ఘనంగా అమ్మవారి విగ్రహాల ప్రతిష్ఠాపన

కవాడిగూడ, న్యూస్‌లైన్ :

కవాడిగూడ డివిజన్‌లోని తారకరామ ఉన్నికోట వీకర్ సెక్షన్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ, శ్రీ మహంకాళమ్మ, శ్రీ నల్లపోచమ్మ, శ్రీ ఉప్పలమ్మ ఆలయాలలో అమ్మవారి విగ్రహాల ప్రతిష్ఠ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గతంలో గుడిసెలు మాత్రమే ఉన్న ఈ వీకర్ సెక్షన్ కాలనీలో పేదల కోరిక మేరకు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పక్కా ఇళ్ల నిర్మాణానికి సంకల్పించారు. దీంతో ఆయా కాలనీలో గుడిసెలను, ఆలయాలను పూర్తిగా తొలగించారు. అదే స్థలంలో నేడు పక్కా ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నాలుగు కొత్త ఆలయాలను కూడా నిర్మించారు. ఈ ఆలయాల్లో అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు మూడురోజుల నుంచి వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలను ఉన్నికోట వీకర్ సెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ నాయకులు అంజయ్య గౌడ్, సాయి బాబా, రాజమల్లు, దశరథ్ తదితరులు పర్యవేక్షిస్తున్నారు. ఈ వేడుకల్లో భాగంగా అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్ఠాపన సందర్భంగా ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకు నిరంతరంగా యజ్ఞాలు, పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

నేడు విగ్రహాల ప్రతిష్ఠాపన:

ఉన్నికోటలో నిర్మించిన నాలుగు ఆలయాల్లో అమ్మవార్ల విగ్రహాలను నేడు ప్రతిష్ఠిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జక్కి కృష్ణ అవధాని ఆధ్వర్యంలో జరుగనున్న ఈ విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు నల్లెల ఇంద్రారెడ్డి, ఎం.ముఖేష్ గౌడ్, దానం నాగేందర్, ఎన్.రఘువీరారెడ్డి, సునితా లక్ష్మారెడ్డి, ఎంపి అంజన్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే మణెమ్మ, స్థానిక కార్పొరేటర్ జి.రాజ్‌కుమార్ తదితరులు హాజరుకానున్నారు. అమ్మవారి ఆలయాల నిర్మాణం, విగ్రహాల ప్రతిష్ఠాపన అనంతరమే ఈనెల 28న బోనాలు మనంగా నిర్వహించనున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు.

చిన్నారులకు దుస్తుల పంపిణీ

గోల్నాక, న్యూస్‌లైన్:

గోల్నాక అన్నపూర్ణనగర్‌లోని బేతల్ గాస్పెల్ చర్చి ఆధ్వర్యంలో మంగళవారం చిన్నారులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. స్థానిక సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు అమెరికాలోని పరిగాటన్ చిల్డ్రన్స్ పంపించిన దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆంబర్‌పేట తహసీల్దారు కె.చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వారికి దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు చిన్నారులనుద్దేశించి మాట్లాడుతూ బడేళ్ల తరువాత తాను స్కూలు బాట పట్టానని, చిన్నారులు మాత్రం ఒకటో తరగతికి ముందే మూడు క్లాసులు చదువుతున్నారన్నారు. గర్వగా, ఎల్కేజీ, యూకేజీలు చదివి ఒకటో తరగతికి వస్తున్నారు. కానీ నేను మాత్రం ఒకటో తరగతిలోనే చేరానని తన చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహాలదేవి, కరస్పాండెంట్ సౌల్, హెచ్ ఎం ఏసురత్నం, శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకుడు అనిల్‌కుమార్, యూత్ పాస్టర్ వరకుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు దుస్తులు అందజేస్తున్న తహశీల్దార్ చంద్రారెడ్డి

జ్యోతిష్యశాస్త్రంపై మరిన్ని పరిశోధనలు జరగాలి

నల్లకుంట,న్యూస్‌లైన్: మానవ జీవన వికాస క్రమంలోనే జ్యోతిష్య శాస్త్ర వికాసం జరిగిందని ప్రముఖ జ్యోతిష్యశాస్త్ర పండితులు డాక్టర్ సి.వి.ఐ.సుబ్రహ్మణ్యం అన్నారు. మానస ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి న్యూనల్లకుంటలోని సీజన్స్ రెస్టారెంట్ బాంకెట్ హాల్‌లో ప్రముఖ జ్యోతిష్య, వాస్తు పండితురాలు డాక్టర్ ఈడుగంటి పద్మజా రాణి రచించిన 'నటులు- జాతకయోగాలు' అనే విశిష్టణాత్మక గ్రంథావిష్కరణ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సి.వి.ఐ. సుబ్రహ్మణ్యం గ్రంథాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. యుగం అనే పదం యుగ్మం అనే అర్థంతో వాడబడిందని, రోజుకు పగలు, రాత్రి, నెలకు కృష్ణ, శుక్ల పక్షాలు, సంవత్సరానికి ఉత్తర, దక్షిణ ఆయనాలు మొదలైనవి జంటగా కనిపిస్తున్నాయన్నారు. సభకు అధ్యక్షత వహించిన మానస రమశ్రీ ప్రసంగిస్తూ భారతదేశంలోని విజ్ఞానమంతా వేదరూపమై శాస్త్రాల నిండిందిని సమన్వయంచేస్తూ జ్యోతిష్య శాస్త్రం మేలుచేస్తుందన్నారు. ఈ దిశగా మరిన్ని పరిశోధనాత్మక గ్రంథాలు రావాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గ్రంథ రచయిత్రి డాక్టర్ ఈడుగంటి పద్మజారాణిని మానస ఆర్ట్స్ ఆధ్వర్యంలో మనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం ప్రాచ్యకళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఎం.వాసంతి, సురేందర్, జెవి.రావ్, ఎం.ల క్ష్మయ్య,సి.ఐ.చారి తదితరులు పాల్గొన్నారు.



'నటులు-జాతకయోగాలు' గ్రంథావిష్కరణ

వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

రాంనగర్, న్యూస్‌లైన్: ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్ మద్దతు తెలుపుతూ పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్ మాదిగ డిమాండ్ చేశారు. హైదరాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమీక్ష సదస్సు రాంనగర్‌లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భాస్కర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కై రాష్ట్ర ముఖ్యమంత్రి రోశయ్య, కాంగ్రెస్ ప్రభుత్వం కొరవ మాపి కేంద్రంపై ఒత్తిడి తీసుకరావాలని అన్నారు. వర్గీకరణ కోసం మాదిగలు మరో ఉద్యమానికి సిద్ధంగా వుండాలని ఆయన పిలుపునిచ్చారు. అక్టోబర్ రెండున రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామమైన గంటూరులోని వేమూరు నుంచి మాదిగల యుద్ధభేరి రథయాత్రను ప్రారంభిస్తున్నామని, దీనిని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సదస్సుకు ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షులు మొలుగు కృష్ణ మాదిగ అధ్యక్షత వహించగా, రాష్ట్ర నాయకులు దండు సురేందర్ మాదిగ, కుమ్మరి సత్యనారాయణ మాదిగ, ఉపాలయ్య మాదిగ, కె.వి. వాసుదేవ్ మాదిగ, అంజయ్య మాదిగ, బండి నరేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషలు మనుగడ కోల్పోతున్నాయి

హిమాయత్‌నగర్, న్యూస్‌లైన్:

డాక్టర్ సి.నారాయణరెడ్డి

దేవ భాష సంస్కృతంతో పాటు తెలుగు భాష కూడా మనుగడ కోల్పోతోందని జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్ డాక్టర్ సి.నారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పర భాషల పోరులో ఈ రెండు భాషలు కనుమరగయ్యే ప్రమాదం నెలకొందని, మాతృభాషల ఉన్నతి కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని సినారె పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం చిక్కడపల్లి కళానుబ్బారావు కళావేదికలో శ్రీత్యాగరాయగాన సభ, ఆంధ్రప్రదేశ్ సంస్కృత అధ్యాపక సంఘం, రాజ్యామల సంస్కృతాంధ్ర కళా పీఠం ఆధ్వర్యంలో సంస్కృత భాషా మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సినారె మాట్లాడుతూ మాతృభాష తెలుగుకు సంస్కృతం అమ్మలాంటిదని, సంస్కృత భాషను పరిరక్షించుకోవడమంటే భారతీయ సంస్కృతిని పరిరక్షించుకున్నట్లేనని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా పలువురు కవులతో కవి సమ్మేళనం జరిగింది. అనంతరం వారిని సినారె ప్రతిభా పురస్కారాలతో సత్కరించారు. శ్రీత్యాగరాయగాన సభ అధ్యక్షులు కళా వేంకటదీక్షితులు విశిష్ట అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో రాజ్యామల సంస్కృతాంధ్ర కళాపీఠం కార్యదర్శి డాక్టర్ ఎ.ప్రభావతి దేవి, డాక్టర్ కె.వి.వి. శర్మ, వీఎస్‌వీ భట్ట నాథ స్వామి, ఆచార్య బి. సత్యంహాచార్య తదితరులు పాల్గొని ప్రసంగించారు. కాగా బ్రహ్మశ్రీ శివమారి విశ్వనాథ శర్మ, డాక్టర్ ఎంవీఆర్ శర్మ, డాక్టర్ జీఎం రామశర్మ (శతావధాని), బ్రహ్మశ్రీ జొన్నవిత్తుల యజ్ఞ నారాయణ శాస్త్రి, వెంకటయ్య, సాయిప్రసాద్, డాక్టర్ వీఎ కమార స్వామి తదితరులు కవి సమ్మేళనంలో పాల్గొన్నారు.

వినడమూ భక్తి మార్గమే: సినారె



కవిసమ్మేళనంలో పాల్గొన్న కవులతో అతిథులు

హిమాయత్‌నగర్: దైవ చింతనలో వినడమూ భక్తి మార్గమేనని పద్మభూషణ్ డాక్టర్ సి.నారాయణరెడ్డి పేర్కొన్నారు. భక్తి మార్గంలో కీర్తనం, స్మరణం, పాదసేవనం తదితర తొమ్మిది రకాలైన క్రియా సూత్రాలున్నాయని ఆయన పేర్కొన్నారు. రాబీపౌర్ణమి వర్ధంతిని పురస్కరించుకొని జాలీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం చిక్కడపల్లి శ్రీత్యాగరాయగాననభలో భక్తి మాల శీర్షిక భక్తి సంగీత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ సి.నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పలు భక్తి గీతాలు ఆలపించిన నాగారం లావణ్య లత, కొమొజే నిత్యసంతోషిని శిష్య బృందానికి రాష్ట్ర సాంస్కృతిక మండలి ఛైర్మన్ ఆర్.వి.రమణమూర్తి పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా గాయకులు ఆలపించిన 'ఏ నోట విన్న ఓ సాయి.., చేరుకో నీ ద్వారక మాయి... ఎంతచింత దయనీది ఓ సాయి.., సత్యం శివం సుందరం...' అనేక పాటలను భక్తి భావం ఉట్టిపడేలా ఆలపించి ప్రేక్షకులను మెప్పించారు. కార్యక్రమంలో విష్ణు శ్రీ ఇంజనీరింగ్ కాలేజ్ ఛైర్మన్ సీహెచ్ హనుమంతరావు, శ్రీత్యాగరాయగాన సభ అధ్యక్షులు కళావేంకట దీక్షితులు, నిర్వాహక సంస్థ కార్యదర్శి పి.రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబరు 4న మీడియా సదస్సు

గోల్నాక, న్యూస్‌లైన్:

ఎల్‌ఎస్ విజన్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు టీవీ, న్యూస్‌రీడింగ్, రిపోర్టర్స్, యాంకరింగ్, యాక్టింగ్, డైరెక్షన్, మేకప్, డబ్బింగ్, డాన్స్, సింగింగ్‌పై సెప్టెంబర్ 4వ తేదీన సదస్సును నిర్వహిస్తున్నట్లు ఎల్‌ఎస్ విజన్ అధినేత కె.జి.సుందరరావు తెలిపారు. సంజీవరెడ్డినగర్ కమిటీహాల్‌లో సెప్టెంబర్ 4 న సాయంత్రం 7 గంటల నుంచి 9.30వరకు, 5వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు డాన్స్, సింగింగ్ పోటీలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తిగలవారు సెప్టెంబరు 3లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 9989665981, 66666349 లో సంప్రదించాలని కోరారు.

నేడు వినాయక మండపాల నిర్వాహకుల సమావేశం

గోల్నాక, న్యూస్‌లైన్:

రానున్న గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 25న వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు అంబర్‌పేట ఇన్‌స్పెక్టర్ టి.గోవర్ధన్ తెలిపారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు చేనంబర్‌లోని మహారాణాప్రతాప్ ఫంక్షన్‌హాలులో ఈ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పు మండలం డీసీపీ మహేష్‌చంద్రలడ్డాతో పాటు ఏసీపీలు, వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు హాజరవుతారని తెలిపారు.

మంత్రముగ్ధుల్ని చేసిన కర్ణాటక కచేరి

రైల్ నిలయం, న్యూస్‌లైన్:

దక్షిణ మధ్య రైల్వే ఆంధ్ర లలిత కళా సమితి ఆధ్వర్యంలో రైల్ నిలయం ఆడిటోరియంలో మంగళవారం ఏర్పాటు చేసిన కర్ణాటక సంగీత కచేరి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. కార్యక్రమాన్ని ఆంధ్ర లలిత కళా సమితి అధ్యక్షుడు గణేశ్వర్‌రావు జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. మాండలిన్ రాజ్, నాగమణి బృందచే పాడిన పాటలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

మంది లబ్ధిదాయలకు రాజీవ్ గృహకల్ప పథకంలో ఇళ్ల మంజూరు కాగా వీరిలో 221 లబ్ధిదారులు మాత్రమే ఇప్పటి వరకు తమ వాటాకింద 20 వేల రూపాయలు చెల్లించారని, వీరికి 29వ తేదీ ఉదయం 10గంటలకు ఇళ్లను అప్పగించనున్నట్లు చెప్పారు. ఆదే విధంగా మిగతా 149 మంది లబ్ధిదారులు తమ వాటా డబ్బులను బుధవారం నుంచి తులసీనగర్‌లోని ఎస్‌బీహెచ్ బ్యాంక్‌లో జమచేసి బ్యాంక్ రశీదు టోకుకరావాల్సి ఉంటుందని తెలిపారు. తమ వాటా డబ్బులను చెల్లించిన ప్రతి ఒక్కరికి వెంటనే ఇళ్ల అప్పగించరని జరుగుతుందని తహసీల్దారు తెలిపారు.